క్లుప్తంగా

కరపత్రాల ఆవిష్కరణ

మునిపల్లి(అందోల్): ఈ నెల 27 నుంచి 29వ తేదీ వరకు హనుమాన్ మందిర పునఃనిర్మాణోత్సవంలో భాగంగా శిఖరస్థాపన, దత్త పాదుకల స్థాపన కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు డాక్టర్ మహంత్ సిద్ధేశ్వరానందగిరి మహరాజ్ తెలిపారు. శుక్రవారం మండలంలోని బుదేరా హనుమాన్ దేవాలయంలో ఉత్సవాలకు సంబంధించిన కరపత్రాలను మాజీ ఎంపీపీ బుదేరా రాజేశ్వర్‌రావు, సిద్దయ్య, మురళిసేట్, ఆలయ నిర్మాణ దాత నిలం రాజేశ్వర్ సేట్ తదితరులు కలిసి కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు.

బీజేపీ శ్రేణుల ప్రచారం

జిన్నారం(పటాన్‌చెరు): బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి నందీశ్వర్‌గౌడ్‌కు మద్దతుగా గురువారం జిన్నారం మండల కేంద్రంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు గురువారం ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మేనిఫెస్టోలోని హామీలను వివరించారు. కార్యక్రమంలో నాయకులు ప్రతాప్‌రెడ్డి, రాజిరెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నేతల ప్రచారం

జిన్నారం(పటాన్‌చెరు): పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి కాటా శ్రీనివాస్‌గౌడ్‌కు మద్దతుగా జిన్నారంలో గురువారం ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ లావణ్య, నాయకులు నరేష్, రాజు, భాస్కర్, నరేందర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ముమ్మర తనిఖీలు

జహీరాబాద్: అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా ఎక్సైజ్ పోలీసులు ముమ్మర తనిఖీలు చేపట్టారు. శుక్రవారం ఆయా మండలాల్లోని పలు గ్రామాల్లో అక్రమంగా నిల్వ చేసిన మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ సీఐ అశోక్‌కుమార్ తెలిపారు. వాటి విలువ రూ.50 వేల వరకు ఉంటుందన్నారు. ఎవరైనా అక్రమంగా మద్యం అమ్మితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తాం

పటాన్‌చెరు టౌన్: ఎమ్మెల్యేగా గెలిపిస్తే నియోజకవర్గ అభివృద్ధితో పాటు నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తానని పటాన్‌చెరు బీఎస్పీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ అన్నారు. పటాన్‌చెరు పట్టణంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

కుట్టుమిషన్లు సీజ్

జిన్నారం(పటాన్‌చెరు): అధికార పార్టీకి చెందిన నాయకులు మహిళలకు కుట్టుమిషన్లను అందించేందుకు యత్నిస్తున్నారని కాంగ్రెస్ నేతలు ఆరోపించారు. గుమ్మడిదల మండలంలోని బొంతపల్లి పంచాయతీ పరిధిలోని వీరభద్రనగర్‌లోని మహిళా భవనంలో కుట్టుమిషన్లు ఉండటంతో ఈ విషయాన్ని కాంగ్రెస్ నాయకులు గురువారం ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో ఎన్నికల ఎఫ్ఎస్‌టీ-2 బృందం అధికారి సంతోష్ ఆధ్వర్యంలో అధికారులు కుట్టుమిషన్లను పరిశీలించి స్థానిక బీఆర్ఎస్ నేతలతో మాట్లాడారు. గతంలో మహిళలకు మిషన్లు ఇచ్చేందుకు వీటిని ఇక్కడ ఉంచాల్సి వచ్చిందని, ఎన్నికల కోడ్ రావటంతో అందజేయలేదని అధికారులకు వివరించారు. ప్రస్తుతం కుట్టుమిషన్లను సీజ్ చేసి సంగారెడ్డికి తరలిస్తున్నామని సంతోష్ తెలిపారు.

సీఎం కేసీఆర్‌తోనే సుస్థిర పాలన

- కాంగ్రెస్‌వి మోసపూరిత హామీలు
- మరోసారి ఆశీర్వదించండి
- అన్నివర్గాలకు అండగా ఉంటా
- బీఆర్ఎస్ అభ్యర్థి మాణిక్‌రావు



సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి మాణిక్‌రావు

జహీరాబాద్ టౌన్: సీఎం కేసీఆర్‌తోనే సుస్థిర పాలన అందుతుందని బీఆర్ఎస్ అభ్యర్థి మాణిక్‌రావు అన్నారు. పట్టణంలోని స్థానిక పార్టీ కార్యాలయంలో శుక్రవారం ముఖ్య నాయకులతో కలిసి విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోసపూరిత వాగ్దానాలతో వస్తున్న కాంగ్రెస్ ఆరు గ్యారంటీల హామీలను ప్రజలు నమ్మొద్దన్నారు. జహీరాబాద్‌కు సంగమేశ్వర ఎత్తిపోతల ద్వారా లక్ష ఎకరాలకు సాగు నీరు అందిస్తామని, నారింజ ప్రాజెక్టును పూర్తిస్థాయిలో మరమ్మతులు చేయిస్తామని సీఎం కేసీఆర్ హామీనిచ్చారన్నారు. జహీరాబాద్‌లో జరిగిన సీఎం కేసీఆర్ ఆశీర్వాద బహిరంగసభను విజయవంతం చేసిన ప్రతిఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. బీఆర్ఎస్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. సమావేశంలో ఉమ్మడి మెదక్ జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్, టీఎస్ఐడీసీ చైర్మన్ తన్వీర్, నాయకులు నారాయణ తట్టు, మంకాల్ సుభాష్, షేక్‌ఫరీద్, మచ్చెందర్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో భారీగా చేరికలు

జహీరాబాద్: మండలంలోని శేఖాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఆ పార్టీ అభ్యర్థి మాణిక్‌రావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో ఐడీసీ చైర్మన్ తన్వీర్, డీఆర్‌యూసీసీ సభ్యుడు షేక్ ఫరీద్, నాయకులు తట్టు నారాయణ, మచ్చేందర్, చిన్నారెడ్డి, అజిముద్దీన్, మహబూబ్‌ఖాన్, విజేందర్‌రెడ్డి, రావూఫ్, కాశీం, శాబుద్దీన్‌ల ఆధ్వర్యంలో గౌసొద్దీన్, శాబుద్దీన్, రియాజ్, చస్మొద్దీన్, నజీర్ పాల్గొన్నారు.


కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి మాణిక్‌రావు

ముమ్మరంగా ఇంటింటి ప్రచారం

జహీరాబాద్ టౌన్: బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే మాణిక్‌రావును గెలిపించాలని కోరుతూ పట్టణంలోని 13వ వార్డులోని బాగారెడ్డిపల్లి తదితర ప్రాంతాల్లో పార్టీ నాయకులు నామ రవికిరణ్‌గుప్తా ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు రాకేష్, రాజు, హన్మంత్, బెడ, బుడగ జంగం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


బాగారెడ్డిపల్లిలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు

ఆన్‌లైన్ ట్రేడింగ్‌లో నష్టం

- రూ.80 లక్షలు పోగొట్టుకున్న టీచర్
- మనస్తాపంతో ఆత్మహత్య

పటాన్‌చెరు టౌన్: ఆన్‌లైన్ ట్రేడింగ్‌లో నష్టపోయిన ప్రైవేట్ టీచర్ మనస్తాపంతో ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సంఘటన అమీన్‌పూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం అమీన్‌పూర్ పరిధిలోని పీఎస్ఆర్ ఎన్‌క్లేవ్‌కు చెందిన భానుచందర్(35) వృత్తిరీత్యా ప్రైవేట్ టీచర్. అతడి భార్య రాధిక హఫీజ్‌పేట్‌లోని యూనియన్ బ్యాంక్ లో ఉద్యోగం చేస్తోంది. కాగా ఆన్‌లైన్ ట్రేడింగ్, షేర్ మార్కెట్‌లో రూ.80 లక్షలు పెట్టుబడిపెట్టి నష్టపోయాడు. గురువారం ఉదయం తన భార్యను హఫీజ్‌పేట్‌లోని బ్యాంకు వద్ద వదిలి ఇంటికి వచ్చాడు. భార్య సాయంత్రం విధులు ముగించుకొని ఇంటికి వచ్చి చూడగా భర్త ఉరివేసుకొని కనిపించాడు. వెంటనే మదినగూడలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకెళ్లగా పరీక్షించిన వైద్యులు అప్పటికే భానుచందర్ మృతి చెందినట్లు వెల్లడించారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పటాన్‌చెరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ మేరకు శుక్రవారం కేసు దర్యాప్తు చేస్తున్నారు.

గిరిజన గురువును విస్మరించడం తగదు

జహీరాబాద్: గిరిజన గురువు చిత్రపటాన్ని తీసుకోవడానికి పీసీసీ అధ్యక్షుడు నిరాకరించడం తగదని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, బీఎస్ఎన్ఎల్ సభ్యుడు శంకర్ నాయక్ అన్నారు. శుక్రవారం జహీరాబాద్‌లోని అతిథి హోటల్‌లో గిరిజన నాయకులతో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటీవల నారాయణఖేడ్‌లో కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన సభకు టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి వచ్చారన్నారు. గిరిజన నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంతో తమ గురువు సేవాలాల్ మహారాజ్ చిత్రపటాన్ని బహూకరిస్తే తీసుకోకుండా పక్కకు నెట్టేశారన్నారు. గిరిజనులకు సముచిత గౌరవం ఇచ్చే వారినే ఎన్నుకోవాలని కోరారు.


సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

సమావేశంలో మిర్జంపల్లి సర్పంచ్ గోపాల్, నాయకులు హీరూరాథోడ్, సంజీవ్, నరేందర్, సికిందర్, కీరు, రథన్‌సింగ్, పాండు, ప్రేమ్ పాల్గొన్నారు.

దీక్షతో మానసిక ప్రశాంతత

పెద్దశంకరంపేట(మెదక్): అయ్యప్ప దీక్షతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని గురుస్వామి రామచంద్రాచారి అన్నారు. శుక్రవారం పలువురు భక్తులు ఆయన ఆధ్వర్యంలో అయ్యప్ప దీక్ష స్వీకరించారు. ఈ సందర్భంగా వారికి స్థానిక వేణుగోపాలస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మాలధారణ నిర్వహించారు. కార్యక్రమంలో గురుస్వాములు రాములు, శ్రీహరి, నరేశ్, గాలి శివ తదితరులు పాల్గొన్నారు.


అయ్యప్ప దీక్ష స్వీకరిస్తున్న భక్తులు


ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

ఓటు వినియోగించుకోవాలని ర్యాలీ

ఓటు హక్కును వినియోగించుకోవాలని విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. శుక్రవారం మండల కేంద్రమైన కౌడిపల్లిలోని ఎస్టీ గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు గ్రామంలోని ప్రధాన రహదారుల్లో ఈ కార్యక్రమం చేపట్టారు. ఓటర్లకు అవగాహన కల్పించారు. ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ ఈనెల 30న జరిగే ఎన్నికల్లో ఓటు వేయాలని చెప్పారు. – కౌడిపల్లి(నర్సాపూర్)

సునీతారెడ్డి పూజలు

శివ్వంపేట(నర్సాపూర్): మండల కేంద్రమైన శివ్వంపేటలో కొలువైన బగలాముఖీని బీఆర్ఎస్ నర్సాపూర్ అభ్యర్థి సునీతా లక్ష్మారెడ్డి శుక్రవారం దర్శించుకున్నారు. పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. చండీకాంబ ఆలయంలో ప్రత్యేక పూజలు చేపట్టారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ పబ్బ మహేష్‌గుప్తా, సర్పంచ్ శ్రీనివాస్‌గౌడ్, ఉప సర్పంచ్ పద్మ, బీఆర్ఎస్ నాయకులు ముత్యంరెడ్డి, లక్ష్మీనర్సయ్య, కొండల్, అశోక్, ఖదీర్, శోభన్‌బాబు తదితరులు ఉన్నారు.


హారతి తీసుకుంటున్న సునీతారెడ్డి

కాంగ్రెస్‌పైనే ప్రజలకు విశ్వాసం

- ఆరు గ్యారంటీలను అమలు చేస్తాం
- బీఆర్ఎస్ హామీలను నమ్మొద్దు
- కాంగ్రెస్ అభ్యర్థి ఎ.చంద్రశేఖర్

కోహీర్(జహీరాబాద్): కాంగ్రెస్‌తోనే సంక్షేమం, అభివృద్ధి సాధ్యమని ఆ పార్టీ అభ్యర్థి చంద్రశేఖర్ అన్నారు. కోహీర్ మండల పరిధిలోని మద్రి, రాజనెల్లి, గురుజువాడ, మాచిరెడ్డిపల్లి, పీచేర్యాగడి, ఖానాపూర్, సజ్జాపూర్, కొత్తూర్(కె), దిగ్వాల్, చింతల్‌ఘాట్, వెంకటాపూర్ గ్రామాల్లో శుక్రవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీల హామీలను అమలు చేస్తామన్నారు. కాంగ్రెస్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం కర్ణాటక ఎమ్మెల్యే శివయ్య మాట్లాడుతూ కర్ణాటకలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలేదని బీఆర్ఎస్ నాయకులు అసత్య ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఎంపీపీ మాధవి, జెడ్పీటీసీ రాందాస్, పార్టీ మండల అధ్యక్షుడు రామలింగారెడ్డి, ఎస్టీ, ఎస్సీ విజిలెన్స్ జిల్లా కమిటీ సభ్యులు రాచయ్య, ఎంపీటీసీలు మల్లన్నపటేల్, జ్ఞానరత్నం నాయకులు శంశీర్‌అలీ, అశ్రఫ్‌అలీ, శౌకత్ అలీ, దుర్గప్రసాద్ పాల్గొన్నారు.


కోహీర్: ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ అభ్యర్థి చంద్రశేఖర్

కాంగ్రెస్‌లో చేరికలు

జహీరాబాద్ టౌన్: పస్తాపూర్ మహీంద్ర కాలనీకి చెందిన పలువురు కాంగ్రెస్ అభ్యర్థి చంద్రశేఖర్ సమక్షంలో పార్టీలో చేరారు. కాంగ్రెస్‌లో చేరినవారిలో శ్రావణ్‌స్వరాజ్, సునీల్, షాలీంరాజ్, స్టీవెన్‌రాజ్, దిలీప్‌కుమార్, డ్యానీ, పురుషోత్తం, మచ్చెందర్, అంజు, అనిల్, ఉదయ్ ఉన్నారు.


కాంగ్రెస్ అభ్యర్థి చంద్రశేఖర్ సమక్షంలో పార్టీలో చేరిన నాయకులు

ముమ్మరంగా ప్రచారం..

ఝరాసంగం(జహీరాబాద్): కాంగ్రెస్ అభ్యర్థి చంద్రశేఖర్‌ను గెలిపించాలని ఝరాసంగంతో పాటు ఈదులపల్లి, తుమ్మన్‌పల్లి, ఏడాకులపల్లి గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు హన్మంత్‌రావు పాటిల్, సర్పంచుల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు రుద్రప్పపాటిల్, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు శంకర్‌పాటిల్, సర్పంచ్ నవాజ్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, యువజన కాంగ్రెస్ విభాగం జిల్లా అధ్యక్షుడు ఉదయ్‌శంకర్ పాటిల్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


ఝరాసంగంలో ప్రచారం చేస్తున్న నాయకులు

బీఆర్ఎస్‌లో చేరేవారికి సముచిత స్థానం

- నియోజకవర్గ అభివృద్ధికి మరింత కృషి
- సంక్షేమ పథకాలు చూసి ఓటెయ్యండి
- కాంగ్రెస్ ఆరు గ్యారంటీలను నమ్మొద్దు
- బీఆర్ఎస్ అభ్యర్థి మహిపాల్‌రెడ్డి

పటాన్‌చెరు: బీఆర్ఎస్‌లో చేరే ప్రతిఒక్కరికీ సముచితస్థానం కల్పిస్తామని ఆ పార్టీ అభ్యర్థి గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. అమీన్‌పూర్ మాజీ సర్పంచ్ దర్శన్‌గౌడ్ పెద్ద కుమారుడు, పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి కాట శ్రీనివాస్‌గౌడ్ సోదరుడు కాటా రాజేష్ గౌడ్ బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా మహిపాల్‌రెడ్డి వారికి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాలు, అభివృద్ధికి ఆకర్షితులై రాజేష్‌గౌడ్ బీఆర్ఎస్‌లో చేరారని, భవిష్యత్తులో వారికి సముచితస్థానం కల్పిస్తామని హామీనిచ్చారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ, అమీన్‌పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, మాజీ కార్పొరేటర్ శంకర్‌యాదవ్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిక..

మండల పరిధిలోని ఖాజిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు సాబేర్, అల్తాఫ్, మహేష్, రఫీక్, అసీఫ్, రఘు, కుమార్ తదితరులు బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి ఆ పార్టీ అభ్యర్థి మహిపాల్‌రెడ్డి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాబోయే బీఆర్ఎస్ విజయానికి కష్టపడి పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ, జెడ్పీ వైస్‌చైర్మన్ ప్రభాకర్, సర్పంచ్ సత్యనారాయణ, సీనియర్ నాయకులు వెంకటేష్‌గౌడ్ హాజరయ్యారు.


పటాన్‌చెరు: బీఆర్ఎస్ అభ్యర్థి మహిపాల్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరిన కాంగ్రెస్ అభ్యర్థి కాట శ్రీనివాస్‌గౌడ్ సోదరుడు రాజేశ్‌గౌడ్ తదితరులు

మహిపాల్‌రెడ్డిని గెలిపిద్దాం

పటాన్‌చెరు టౌన్: అభివృద్ధి సంక్షేమం కొనసాగాలంటే మరోసారి బీఆర్ఎస్ అభ్యర్థి మహిపాల్‌రెడ్డికి అవకాశం కల్పించాలని పటాన్‌చెరు మాజీ జెడ్పీటీసీ, బీఆర్ఎస్ నేత శ్రీకాంత్‌గౌడ్ అన్నారు. మండల పరిధిలోని ముత్తంగి, ఇస్నాపూర్ గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటి ప్రచారం

రామచంద్రాపురం(పటాన్‌చెరు): బీఆర్ఎస్ అభ్యర్థి మహిపాల్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ ప్రజాప్రతినిధులు జోరుగా ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నారు. రామచంద్రాపురం డివిజన్‌లో కార్పొరేటర్ పుష్పనగేష్, భారతినగర్ డివిజన్‌లో కార్పొరేటర్ సింధుఆదర్శ్‌రెడ్డి, తెల్లాపూర్ మున్సిపల్ చైర్‌పర్సన్ లలితాసోమిరెడ్డి ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదేళ్ల కాలంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి ఓటు వేయాలని వివరించారు. మహిపాల్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో మరోసారి గెలిపించాలని పిలుపునిచ్చారు.


పటాన్‌చెరు: ఖాజిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులకు పార్టీ కండువాలు వేస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి మహిపాల్‌రెడ్డి


భారతినగర్ డివిజన్‌లో ప్రచారం నిర్వహిస్తున్న కార్పొరేటర్ సింధురెడ్డి


పటాన్‌చెరు టౌన్: ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నేత శ్రీకాంత్‌గౌడ్, నాయకులు

బొల్లారం మున్సిపల్ పరిధిలో..

జిన్నారం(పటాన్‌చెరు): బొల్లారం మున్సిపల్ పరిధిలోని ఆయా కాలనీలలో కౌన్సిలర్ చంద్రారెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ అభ్యర్థి మహిపాల్‌రెడ్డికి మద్దతుగా శుక్రవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రారెడ్డి మాట్లాడుతూ మున్సిపల్ అభివృద్ధికి ప్రభుత్వం చేసిన కృషి చేసిందన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ చంద్రయ్య నాయకులు వరప్రసాద్‌రెడ్డి ప్రవీణ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


ప్రచారం నిర్వహిస్తున్న కౌన్సిలర్ చంద్రారెడ్డి, నాయకులు, కార్యకర్తలు

వ్యక్తి అదృశ్యం


సుధాకర్

సదాశివపేట రూరల్ (సంగారెడ్డి): ఇంటి నుంచి వెళ్లిన వ్యక్తి అదృశ్యమైన సంఘటన శుక్రవారం సదాశివపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. సీఐ నవీన్ కుమార్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండల పరిధిలోని కోనాపూర్ గ్రామానికి చెందిన కుమ్మరి సుధాకర్(39) ఈనెల 21వ తేదీన శంకర్‌పల్లి సమీప మేడిపల్లిలోని తన చెల్లెలు దగ్గరకు వెళ్లి తిరిగి రాలేదు. దీంతో కుటుంబ సభ్యులు స్నేహితులు, బంధువులను విచారించినా అతడి ఆచూకీ లభించలేదు. ఇంటి నుంచి వెళ్లిన సమయంలో సుధాకర్ బ్లూ కలర్ ప్యాంట్, షర్టు ధరించి ఉన్నాడు. మాటలు రావు, వినిపించవు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఆచూకీ తెలిసిన వారు సదాశివపేట స్టేషన్ (8712656721)కు సమాచారం ఇవ్వాలన్నారు.

మౌలిక సదుపాయాలు కల్పించండి


పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎంపీడీఓ గణేశ్‌రెడ్డి

కొల్చారం(నర్సాపూర్): పోలింగ్ కేంద్రాల్లో అవసరమైన అన్ని ఏర్పాట్లను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని ఎంపీడీఓ గణేష్ రెడ్డి ఆయా గ్రామాల పంచాయతీ సిబ్బందికి సూచించారు. శుక్రవారం మండలంలోని చిన్నఘనాపూర్, సంగాయిపేట, రంగంపేట పైతర, తుక్కాపూర్, కోనాపూర్, ఏటిగడ్డ మాందాపూర్, ఎనగండ్ల గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. పోలింగ్ కేంద్రాల్లో అవసరమైన విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయడం, ఏమైనా సమస్యలు ఉంటే వాటిని త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు. అక్కడి నుంచి ఆ గ్రామాల్లో కొనసాగుతున్న గ్రామ నర్సరీల పనులను తనిఖీ చేశారు. ఆయన వెంట ఎంపీఓ లక్ష్మీనారాయణ, పంచాయతీ కార్యదర్శులు తదితరులు ఉన్నారు.